www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183




తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 60 | ఆదివారం | 22, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥


## రాళ్లకు, గుట్టలకు, రహదారులకు

# రైతు భరోసా ఇద్దామా?

- క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు
- రూ.22వేల కోట్లు అనర్హులకు రైతు బంధు ఆయాచిత లబ్ది
- రైతు బంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారు
- వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం
- పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు
- మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది
- కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు
- శాసనసభలో రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్‌ను దునుమాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** రైతు భరోసాను మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించింది. రైతు భరోసాపై నిర్ణయాల్లో ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలను ముందుకు తీసుకెళ్లా లని మేం భావిస్తున్నాం. రైతు భరోసా... రైతులను ఆదు కునేందుకే. రైతు భరోసా అమలు విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. రైతులను ఆదుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. భూమినే నమ్ముకుని, భూమిని అమ్మగా భావించిన రైతులను ఆదుకోవాలనేదే మా ఆలోచన. రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం పథకం. పెట్టుబడి సాయం ఎవరికి ఉండాలి? గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతుబంధు రూపంలో ఖర్చు చేసింది. సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, నేషనల్ హైవేస్ కు కూడా రైతు బంధు ఇచ్చారు. రూ.72,817 కోట్లలో దాదాపు రూ.22వేల కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారు. ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు మనం రైతు భరోసా ఇద్దామా?

గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారి కూడా రైతు బంధు ఇచ్చారు. ఆమన్ గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా ఇచ్చారు. క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు. వాళ్ల అనుయాయులు కొందరు నకిలీ పట్టాల ద్వారా కూడా రైతు

మిగతా 2లో..

## తెలంగాణ శాసన సభ
## నిరవధిక వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ శాసన సభ నిరవధికంగా వాయిదా పడింది.. ఈ నెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా పడ్డాయి. సోమ వారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు వరుసగా ఆరు రోజుల పాటు జరిగాయి. మొత్తంగా ఏడు రోజుల్లో 37 గంటల 44 నిమిషాల పాటు సభ నడిచింది. ఇక అసెంబ్లీ సమావేశాల్లో చివరి రోజైన శనివారం నాడు మాత్రం రైతు భరోసా, రైతు రుణ మాఫీ, 24 గంటల కరెంటుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ఇక, చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

# అల్లు అర్జున్ మనిషేనా?

- సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా?
- స్టార్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా?
- ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం?
- హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా?
- సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నారో తెలియడం లేదు
- ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోము
- ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి 'నో'
- సంధ్య థియేటర్ ఘటనపై శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** ఇకపై ఏ సినిమాకు ముందుగా బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సీఎంగా ఉన్నంతవరకూ ఇదే విధా నంపై కట్టుబడి ఉంటానన్నారు.
పుష్ప సిని మాకు సంబంధించి సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటపై అసెంబ్లీలో రేవంత్ ప్రకటన చేశారు. 'అసలు అల్లు అర్జున్

మిగతా 2లో..



## 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా : మాజీ మంత్రి కేటీఆర్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్,డిసెంబర్ 21 (వార్త వేదిక సూర్య):** శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం

మిగతా 2లో..



## కువైట్ ఓ మినీ ఇండియా

### ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ

**కువైట్,డిసెంబర్21(వార్త వేదిక సూర్య):** పశ్చిమాసియా దేశమైన కువైట్‌లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి


వార్త వేదిక సూర్య క్లాసిఫైడ్స్

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో 99853 89183 సంప్రదించండి..













## అప్పుల వల్లే ఆరు గ్యారంటీలు అమలు చేయలేకపోతున్నాం

- వాళ్లని ఉరి తీసినా తప్పు లేదు
- తెలంగాణ రాష్ట్ర అప్పు ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్లు)
- అధికారికంగా అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పుల వల్లే తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చేశారు. ఆయన అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. దీన్ని బట్టి ఇక ఇప్పట్లో ఆరుగ్యారంటీలు తమ ప్రభుత్వం అమలుచేయదని రేవంత్ పరోక్షంగా చెప్పిన ట్టయింది. అసెంబ్లీలో రేవంత్ ఇంకా ఏమన్నారంటే... తెలంగాణ రాష్ట్ర అప్పు మొత్తం డిసెంబర్ 18-2024 నాటికి 7,227,88 కోట్లు.. (ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్లు) బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. 11.5 వడ్డీ రేటుకు అప్పులు తెచ్చారు. వాళ్లని ఉరి తీసినా తప్పు లేదు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల వల్లే ఇప్పుడు మేం ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోతున్నాం.. కొడంగల్ ప్రజలకు నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువే.

మిగతా 2లో..

# అంతా రాంగ్ ఇన్ఫర్మేషన్

- నా క్యారెక్టర్ అలాంటిది కాదు
- మానవత్వం లేని వాడిని కాదు
- మీడియా ప్రశ్నలకు బదులివ్వని అల్లు అర్జున్
- పరామర్శల గురించి మాత్రం స్పందన లేదు
- థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు
- అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలను మాత్రం నేరుగా ఖండించిన అర్జున్
- ఏసీపీ చెప్పినా వెళ్లలేదన్న సీఎం రేవంత్
- అసలు తనతో ఏ పోలీసు మాట్లాడలేదన్న అల్లు
- రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించని పుష్ప



**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు, ఆరో పణలపై అల్లు అర్జున్ స్పందించారు. అవన్నీ తన క్యారెక్టర్ కించపరిచేలా ఉన్నాయని.. వ్యక్తిత్వ హననం చేసేలా ఉన్నాయని తాను అలాంటి వాడిని కాదని చెప్పుకున్నారు. మొత్తంగా వారి ఆరోపణలకే వివరణ ఇచ్చినప్పటికీ.. ప్రెస్ మీట్ మొత్తం మీద ఎవరి పేర్లను ఆయన ప్రస్తావించలేదు. తనపై జరుగుతున్న ప్రచారం అంతా ఫాల్స్ అని తాను ఎంతో మంచివాడినని చెప్పుకోవడానికి ఆయన పదే పదే ప్రయత్నించారు. థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లడం ఎందుకో వివరణ ఇచ్చారు. పోలీసులే ట్రాఫిక్ క్లియర్ చేశారని అంటే అనుమతి ఉందని చెప్పు కొచ్చారు. తొక్కిసలాట జరిగిందని తెలియదని.. చనిపోయారన్న సంగతి కూడా తనకు తర్వాత రోజే తెలిసిందన్నారు. పోలీసులు వచ్చి తనతో మాట్లాడలేదని కూడా చెప్పుకొచ్చారు. ఘటన జరిగినప్పటి నుండి షాక్‌లో ఉన్నానని అర్జున్ చెప్పారు.. తాను సెలబ్రేషన్స్ కూడా చేసుకోవడం లేదని తెలిపారు. ఈ ఘటన కారణంగా కలత చెందానని పోలీసులు వద్దని చెప్పడం వల్లనే బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని చెప్పారు.

ప్రెస్ మీట్ మొత్తం మీద తనపై వచ్చిన ఆరోపణలు, విమర్శల విషయంలో అంతా మిస్ ఇన్ఫర్మేషన్ వల్ల అలా మాట్లాడారు కానీ .. తాను మంచి వాడిని చెప్పుకున్నారు. గతంలో తాను చేసిన పరామర్శలు గురించి.. మానవత్వం గురించి చెప్పుకున్నారు. తాను ఇరవై ఏళ్లుగా అందరికీ తెలుసని.. అలాంటి వాడిని .. అంటే మానవత్వం లేని వాడిని కాదని చెప్పుకొచ్చారు. అయితే జైలు నుంచి వచ్చినతర్వాత పరామర్శల గురించి మాత్రం ఎలాంటి స్పందన వ్యక్తం

మిగతా 2లో..

## ఏసు ప్రభువు జన్మించిన నెల..
# సోనియా గాంధీ పుట్టిన నెల!

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల
- సంక్షేమ పథకాల్లో మీ కోటా, మీ వాటా మీకు అందించేలా కార్యాచరణ
- మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించదు
- ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** డిసెంబర్ నెల ఒక మిరాకిల్ మంత్. ఏసు ప్రభువు జన్మించిన నెల. సోనియా గాంధీ పుట్టిన నెల. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల. ఇది మాకు ఎంతో ముఖ్యమైన నెల. ప్రపంచంలో అత్యధికంగా జరుపుకునే పండుగ క్రిస్మస్. నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లే పొరుగువారిని ప్రేమించాలని ఏసు ప్రభువు సందేశం అందించారు. విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వాలతో పోటీపడి క్రిస్టియన్స్ కూడా పేదలకు విద్య, వైద్య సేవలు అందించారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం కంటే ఎక్కువ నాణ్యమైన సేవలు అందించి సమాజ నిర్మాణంలో వారు భాగస్వామ్యం అవుతున్నందుకు వారికి అభినందనలు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో క్రిస్టియన్ సోదరుల పాత్ర ఎంతో ఉంది. సర్వమతాలకు రక్షణ ఉండాలనే ఆలోచ మా ప్రభుత్వానిది. ఎవరూ మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించదు. ఎవరి విశ్వాసం వారు పాటించ వచ్చు. కానీ పరమత దూషణలు ప్రభుత్వం సహించదు. 100 శాతం తెలంగాణలో మీకు రక్షణ ఉంటుంది.

పేదలకు అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దళిత, గిరిజన క్రిస్టియన్ సోదరులకు ఎంతో ఉపయోగపడుతుంది. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ మొదలవుతుంది. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిరుపేద దళితులు, దళిత క్రిస్టియన్స్‌కు లబ్ది చేకూరేలా ప్రభుత్వం ఆలోచ చేస్తోంది. ప్రభుత్వంలో మీకు సముచిత స్థానం కల్పిస్తాం. భవిష్యత్‌లో పార్టీలోనూ సముచిత స్థానం కల్పించాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేస్తున్నా. క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారి వివరాలు వారికి ఇస్తే సముచిత స్థానం కల్పిస్తారు. సంక్షేమ పథకాల్లో మీ కోటా, మీ వాటా మీకు అందించేలా ప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటుంది. ఇది అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వం. ఈ ప్రభుత్వం మీది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## అప్పుల వల్లే ఆరు గ్యారంటీలు అమలు చేయలేకపోతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

కానీ, కోట్లు ఖర్చు చేసి.. అధికారుల మీద దాడి చేయించారు. అధికారులను చంపినంత పని చేశారు.. కొడంగల్‌లో పరిశ్రమలు పెట్టొద్దా? ఉద్యోగాలు ఇవ్వకూడదా? అబద్ధాల సంఘానికి అధ్యక్షుడు (కేసీఆర్) అసెంబ్లీకి రాలేదు. ఉపాధ్యక్షుడు ( కేటీఆర్ ) వచ్చి, అదే అబద్ధాలు చెప్తున్నాడు. అల్లు అర్జున్ కాలు పోయిందా? కన్ను పోయిందా.. దేనికి మీ పరామర్శలు?

## 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా : మాజీ మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించె యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం




**న్యూఢిల్లీ,డిసెంబర్ 21(వార్త వేదిక సూర్య):** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని GOM సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జీఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. AAC బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం (Fortified rice)పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా GST కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ & లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం GST చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం GSTని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల పైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు.

# రాళ్లకు, గుట్టలకు, రహదారులకు రైతు భరోసా ఇద్దామా?

(మొదటి పేజీ తరువాయి)

బంధు పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80 శాతం వ్యవసాయం చేయడం లేదు. కానీ గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్లారు. రైతు బంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారు. 80వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో రైతు భరోసాపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సూచనలు ఇస్తారని మేం భావించాం. చివరి పేద వాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్ని అందరికీ ఇవ్వాలంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకోమంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం. మాకు రైతులు ఆదర్శం.. రైతు సంక్షేమమే మాకు ముఖ్యం. సభలోకి వస్తే సమాజం ముందు తల దించుకోవాల్సి వస్తుందనే ఆలోచనతో, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదేమో. రాళ్లు రప్పలు, గుట్టలు,రియల్ లే అవుట్లకు, నేషనల్ హైవేలకులకు రైతు భరోసా ఇద్దామా? ప్రతిపక్షంగా ఒక స్పష్టమైన సూచన ఇవ్వండి. మీ సూచనలు సహేతుకమైతే మేం వినడానికి సిద్ధంగా ఉన్నాం. 2019లో నేను పార్లమెంట్ లో రైతు ఆత్మహత్యలపై నేను అడిగిన ప్రశ్నకు సభలో సమాధానం ఇచ్చారు. 2014,2015,2016 కు సంబంధించి రైతు ఆత్మహత్యలపై సభలో సమాధానం ఇచ్చారు. ఏపీలో 2014లో 160, 2015లో 516, 2016లో 239 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మహారాష్ట్రలో దేశంలోనే అత్యధికంగా 2014లో 2568, 2015లో 3030, 2016లో 2550 రైతులు ఆత్మ హత్య చేసుకున్నారు. వాళ్ల ఏలుబడిలో తెలంగాణ రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 2014లో 898, 2015లో 1358, 2016లో 632 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మనకంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదు. ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రంలో ఇన్ని ఆత్మహత్యలు జరగడం సిగ్గుచేటు. వాళ్ళు తల దించుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి గొప్పలు చెప్పుకుంటున్నారు. రైతులకు వాస్తవాలు తెలుసు కాబట్టే వాళ్లకు కర్రు కాల్చి వాత పెట్టారు. ఏడాదిలో మేం ఏం చేశామని ఇన్నిసార్లు అడుగుతున్నారు. పదేళ్లలో మీ హయాంలో ఏం జరిగిందో వెనక్కి తిరిగి చూసుకోండి.

ఐదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీకి వాళ్లు ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు. అది కేవలం మిత్తికే సరి పోయింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక వీళ్లు చేసిన రుణమాఫీ రూ.11, 909 కోట్ల 31 లక్షలు మాత్రమే. ఇందులో 8,515 కోట్లు మిత్తికె సరిపోయింది. మీరు చేసిన రుణమాఫీ కేవలం రూ.3384 కోట్లు మాత్రమే. ఇదీ మీ చరిత్ర. పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు. 27 రోజుల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది. ఇది మా గొప్పతనంగా మేం అనుకోవడంలేదు.ఇది మా బాధ్యతగా భావిస్తున్నాం. రైతు రుణమాఫీకి 11.12.2018 నుంచి 09.12.2023 ఐదేళ్ల మధ్య రైతుల లోన్స్ మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. వాళ్లు ఎగ్గొట్టినవి, బకాయిలు పెట్టినవి మేం పరిగణలోకి తీసుకోలేదు.

ఆనాడు..రైతులకు ఇవ్వడానికి 8వేల కోట్లు కూడా లేవని చెప్పి ఇప్పుడు రైతుల కోసమే బతుకుతున్నట్టు వాళ్లు మాటాడుతున్నారు. ఇలా బాధ్యత లేకుండా మాట్లాడటం సమంజసమేనా? మాటతప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఆనాడు కేసీఆర్ సభలో లేకపోయినా తెలం గాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. అక్కడ అరుస్తున్నాయన సోనియా దగ్గరికి వెళ్లి బొక్కబోర్ల కాళ్లపై పడిన సంగతి మరిచిపోయారు. కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు.

# అల్లు అర్జున్ మనిషేనా?

మొదటి పేజీ తరువాయి..

మనిషేనా? ఇలాంటి మనుషులు కూడా ప్రపంచంలో ఉంటారా' అని రేవంత్ ఈ సందర్భంగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే.. సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్ కు వెళ్లారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ థియేటర్ కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపో యింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది.

హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారు. బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారు.

ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శిం చాయి. తన కొడుకు ఆ హీరో అభిమాని అని, కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ.3వేల చొప్పున రూ.12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు. థియేటర్ లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించ లేదు. అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. నన్ను నీచంగా తిట్టుకుంటూ పోస్టులు పెట్టారు. మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి అడ్డగోలుగా పోస్టులు పెట్టారు. సదరు హీరో భగవత్ స్వరూపుడు అన్నట్లుగా హంగామా చేశారు. ముఖ్యమంత్రిని తిట్టడానికి నీచమైన భాషను వాడారు. ప్రజల ప్రాణాలు తీస్తుంటే కూడా వాళ్లను ఏం చేయొద్దా? చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిస్తే... తప్పు పట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారు.

సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం? సినీ,సిరాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా? స్టార్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా? సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా? అంబేద్కర్ రూపొం దించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచుకుంటుంది. జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా? సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నారో తెలియడం లేదు. వ్యాపారాలు చేసుకోండి. కానీ ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోము. మేం అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించేది లేదు. ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు ఉండదు.

# అంతా రాంగ్ ఇన్ఫర్మేషన్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదు. లీగల్ సమస్యలు వస్తాయని చెప్పి మీడియా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వక్కుండా వెళ్లిపోయారు. తర్వాత అరవింద్ మాట్లాడారు. రెండు వారాల నుంచి అర్జున్ బాధపడుతున్నాడని ఓ మూల కూర్చుని ఉంటున్నాడని.. అతన్ని చూస్తే తండ్రిగా బాధేస్తోందన్నారు. ట్రస్ట్ పెట్టి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు.ఇంతకూ అల్లు అర్జున్ మీడియాతో ఏమన్నారంటే.. అదొక యాక్సి డెంట్. నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు: అల్లు అర్జున్ తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు చేసిన తీవ్ర ఆరోపణల పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీవ్ర మనస్తాపంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఆ రోజున జరిగింది అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం తనను కలచివేసిందని, ఆమె కుటుంబానికి, ముఖ్యంగా ఆమె భర్తకు సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాళ్లబ్బాయి శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు.

"జరిగిన ఘటనలో ఎవరి తప్పు లేదు... అదొక దురదృష్టకరమైన యాక్సిడెంట్. మేం ఒక మంచి సినిమా అందించాలని శ్రమించాం... థియేటర్ వాళ్లు కూడా ఒక మంచి సినిమా వేయాలని తాపత్రయ పడ్డారు... పోలీసులు కూడా శక్తిమేర రక్షణ కల్పించాలని కృషి చేశారు... అయినప్పటికీ కూడా ఆ ఘటన జరిగింది. అందుకు ఎవరూ బాధ్యులు కారు. ఆ ఘటనకు దారి తీసిన పరిస్థితులు ఎవరి నియంత్రణలో లేవు. ఆ కుటుంబానికి జరిగింది తీరని నష్టం. అందుకు వారికి సంతాపం తెలియజేసుకుంటున్నాను. సినీ రంగానికి చెందిన వ్యక్తిగా నా జీవిత లక్ష్యమే. థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులను ఎంటర్టయిన్ చేయడం. థియేటర్ వచ్చిన జనాలను నవ్వుతూ పంపించాలన్నదే నా ఉద్దేశం. ప్రేక్షకుల మనసులను గెలిచి, సంతోషంగా పంపించాలని భావించే వ్యక్తిని. థియేటర్ ను ఒక ఆలయంలా భావించే వ్యక్తిని నేను... అలాంటి థియేటర్ లో ఘటన జరిగిందంటే నాకంటే బాధపడే వ్యక్తి మరొకరు ఉంటారా? చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రతి గంటకు వివరాలు తెలుసుకుంటూనే ఉన్నాను.

ఇవాళ నేను ప్రెస్ మీట్ పెట్టడానికి కారణం... చాలావరకు తప్పుడు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన సమాచారం అందకపోవడం వల్ల కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సందర్భంగా నేను ఏ రాజకీయ నేతను, ఏ ప్రభుత్వ విభాగాన్ని, ఇంకెవరినీ కూడా తప్పుబట్టడంలేదు. థియేటర్లలో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చారు... బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చారని ప్రభుత్వ పరంగా కూడా మేం సంతోషంగా ఉన్నాం. ఇప్పుడు నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు... నేను ఇలా ప్రవర్తించాను, నేను అలా అన్నాను అని చాలా తప్పుడు ఆరోపణలు వచ్చాయి. వాటిపై వివరణ ఇవ్వాలన్నదే నా ప్రయత్నం. నాపై ఇలాంటి దారుణమైన ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరం. 20 ఏళ్లుగా నన్ను చూస్తున్నారు కదా... నేను అలా మాట్లాడగలనా? నేను నటించిన సినిమా గ్రాండ్ సక్సెస్ అయింది... కానీ ఆ సినిమాకు సంబంధించి సెలబ్రేషన్స్ లోనూ నేను పాల్గొనలేకపోతున్నాను, కనీసం నా ఆఫీసుకు కూడా వెళ్లలేకపోతున్నాను. ఈ సమయంలో ఎలా ఉండాలి, కానీ పరిస్థితి ఎలా మారిపోయింది అని ఇంట్లోనే కూర్చుని విపరీతంగా బాధపడుతున్నాను. మూడేళ్లు కష్టపడి తీసిన సినిమాను నేను ఇంతవరకు థియేటర్లో చూడలేదు.

నేను నటించిన సినిమాలు థియేటర్ లో చూడడం నాకు అత్యంత ప్రధానమైన విషయం. ఈ సినిమా ఎలా తీశాం... రాబోయే సినిమాలు ఎలా తీయాలి అనేది నేను థియేటర్లోనే నేర్చుకుంటాను. తొక్కిసలాట జరిగితే నేను అలా మాట్లాడానంట... కాళ్లు చేతులు విరిగినా ఫర్వాలేదు అన్నానంట... ఇలా మీడియా ముందు నా మీద విపరీత ఆరోపణలు చేస్తుంటే నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నట్టే భావించాలి.

తెలుగుజాతిని ఎంతో ఉన్నతంగా నిలపాలన్న ప్రయత్నంతో చేసిన సినిమా అది. అందుకోసం మూడేళ్లు కష్టపడ్డాం. ఇప్పుడు నేను మాట్లాడేది కూడా ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం కాదు. జరిగిన విషయాలన్నీ వరుసగా చెబుతాను. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాలు థియేటర్ లో చూస్తేనే, అది ఎలా వచ్చిందో అర్థమవుతుంది. అందుకే ఆ రోజున పుష్ప-2 చూసేందుకు వచ్చాను. గత 20, 30 ఏళ్లుగా నేను అదే థియేటర్ కు వెళుతున్నాను. నా సినిమాలకే కాదు, ఇతర హీరోల సినిమాలకు కూడా వెళుతుంటాను. అటువంటిది... నేను బాధ్యతారాహిత్యంతో ప్రవర్తించానని, అనుమతి లేకుండా వెళ్లాననేది పూర్తిగా అసత్యం. థియేటర్ వాళ్లు అనుమతి తెచ్చుకున్నారన్న కారణంతోనే మేం అక్కడికి వెళ్లాం. మేం వెళ్లేసరికి అక్కడ పోలీసులు జనాన్ని నియంత్రిస్తున్నారు. నేను వాళ్ల డైరెక్షన్ లోనే ముందుకు వెళ్లాను.

ఒకవేళ ఏదైనా ఇబ్బంది ఉంటే... సార్, పర్మిషన్ లేదు అని వాళ్లే (పోలీసులు) చెబుతారు... కానీ అక్కడ పోలీసులే జనాన్ని కంట్రోల్ చేస్తుంటే, పర్మిషన్ ఉందనుకుని ముందుకు వెళ్లాను. అక్కడ ఊరేగింపు జరిగినట్టు కూడా ఆరోపణలు వచ్చాయి. అక్కడ రోడ్ షో కానీ, ఊరేగింపు కానీ జరగలేదు. థియేటర్ నుంచి కొన్ని మీటర్ల దూరంలో కారు ఆగిపోయింది. అక్కడ విపరీతమైన జనం ఉన్నారు. మనం ఒక్కసారి వారికి కనిపిస్తే కానీ వాళ్లు వెళ్లరు. పోలీసులు కానీ, బౌన్సర్లు కానీ... సార్ మీరు ఒక్కసారి వాళ్లకు చేయి ఊపండి సార్ వెళ్లిపోతారు అని చెబుతుంటారు. దాంతో మేం కారులోంచి బయటికి వచ్చి చేయి ఊపుతుంటాం... నేనే కాదు, ఏ నేత అయినా, ఏ సెలబ్రిటీ అయినా ఇలాగే చేస్తారు. నా కోసం వేలమంది వచ్చినప్పుడు నేను కార్లోనే కూర్చుండిపోతే అహంకారి అనుకుంటారు. అందుకే, కారులోంచి బయటికి వచ్చి వారికి అభివాదం చేశాను. అక్కడ్నించి థియేటర్ లోపలికి వెళ్లాను.

థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు, నాకు ఏ విషయం చెప్పలేదు. మేనేజ్ మెంట్ తరఫున వచ్చి నాకు చెప్పిందేమిటంటే... సర్... బయట అతి భారీగా జనం ఉన్నారు... పోలీసులు వారిని కంట్రోల్ చేయడం కష్టమవుతుంది సర్... మీరు వెళ్లిపోండి అని చెప్పారు. దాంతో నేను థియేటర్ నుంచి వెళ్లిపోయాను. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే బయటికొచ్చేసి... అక్కడ్నించి వెళ్లిపోయాను. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది, ఆమె బిడ్డను ఆసుపత్రిలో చేర్చారు అనే విషయాలు నాకు తర్వాతి రోజు తెలిశాయి. దాంతో నేను షాక్ అయ్యాను. ఆ రోజున థియేటర్ లో నా పిల్లలు కూడా నా పక్కనే కూర్చుని సినిమా చూస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందింది అని తెలిస్తే పిల్లలను వదిలేసి నేను ఒక్కడ్నే వెళ్లిపోతానా? జనం ఎక్కువగా ఉన్నారన్న సమాచారంతోనే అక్కడ్నించి వెళ్లిపోయాను.

మహిళ మృతి చెందిన విషయం తర్వాతి రోజు తెలియగానే వెంటనే బన్నీ వాసుకు ఫోన్ చేసి, నేను ఆసుపత్రికి వెళ్లి వాళ్లను పరామర్శిస్తాను అని చెప్పాను. మీరు ఇప్పుడే వద్దు... అక్కడ వాళు ఎమోషనల్ గా ఎలా ఉన్నారో చూసుకుని, ఆ తర్వాత మీరు వస్తే బాగుంటుంది... ముందు నేను వెళ్లొస్తాను అని బన్నీ వాసు అన్నాడు. ఆసుపత్రికి వెళ్లిన బన్నీ వాసుకు ఫోన్ చేస్తే... సార్ మీరు ఇప్పుడు ఇక్కడికి రావొద్దు... రాత్రి మీరు థియేటర్ కు వెళ్లినందుకే జరిగిందని అంటున్నారు... ఇప్పుడు మీరు ఆసుపత్రికి వస్తే మళ్లీ ఏదైనా ప్రాబ్లం అవుతుందేమో... అంత్యక్రియలు పూర్తయ్యాక వాళ్లను నేనే మీ వద్దకు తీసుకువస్తాను అన్నాడు. ఈ సమయంలో బాధితుల వద్దకు వెళ్లడం సరికాదని మా న్యాయబృందం కూడా చెప్పడంతో నేను ఆగిపోయాను.

చిరంజీవి అభిమానులు, పవన్ కల్యాణ్ అభిమానులు చావుబతుకుల్లో ఉన్నారని తెలిస్తే నేను వెళ్లి వారికి సహాయం చేస్తుంటాను. ఓసారి విజయవాడ వెళ్లాను, ఓసారి వైజాగ్ వెళ్లాను... అలాంటిది నా సొంత అభిమానులకు ఇలా జరిగితే కలవకుండా ఎలా ఉండగలను? కానీ న్యాయపరంగా అది కుదరదు కాబట్టి ఆగిపోవాల్సి వచ్చింది. నేను కూడా ఆ ఘటనపై షాక్ లో ఉన్నాను. అటు బాధితుల వద్దకు వెళ్లకుండా, ఇటు ఏమీ మాట్లాడకుండా ఉంటే బాగుండదన్న ఉద్దేశంతో అప్పటికప్పుడు ఒక వీడియో పెట్టాను. డబ్బు ఇస్తానని ప్రకటించడం అనేది... నేను మీకు అండగా ఉన్నాను అని చెప్పడమే నా ఉద్దేశం.

ఓ కుటుంబం ఇంత బాధలో ఉంటే మనం విజయోత్సవాలు ఎలా చేసుకుంటాం అని భావించి అన్ని వేడుకలు రద్దు చేసుకున్నాం. దాంతో మా నాన్ననో, మా మామయ్యనో బాధితుల వద్దకు పంపించాలని నిర్ణయించుకున్నాం. ఇంత బాధాకరమైన ఘటన జరిగినప్పుడు మనం ఏం చేద్దాం అని సుకుమార్ తో కూడా చర్చించాను.


నేను, నువ్వు, మైత్రీ మూవీస్ సంస్థ ఒక పెద్ద మొత్తం ఆ అబ్బాయి పేర ఫిక్స్ డ్ చేద్దామా అని మాట్లాడుకున్నాం. ఆ అబ్బాయికి ఫిజియోథెరపిస్ట్ ను కూడా ఏర్పాటు చేద్దామనుకున్నాం. ఆ అబ్బాయి వయసంత పిల్లవాడు నాక్కూడా ఉన్నాడు. ఓ తండ్రిగా ఆ బాధ ఏంటో నాకు తెలుసు. ఏదేమైనా ఆ రోజు జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం" అని అల్లు అర్జున్ తన మనోభావాలను మీడియా ఎదుట పంచుకున్నారు.

# కువైట్ ఓ మినీ ఇండియా


(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు.

'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని



చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో



ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# హిందూ మనోభావాలను దెబ్బతీయొద్దు

## చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.

### తోల్కట్టలో హనుమాన్ దేవాలయంలో విగ్రహ సామాగ్రిని పాడేసిన దుండగులు

**మొయినాబాద్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
హిందూ మనోభావాలను దెబ్బతీయకుండా అందరూ కలిసి ఉండాలని ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే. కె.ఎస్. రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామనగర్ ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోల్కట్ట సమీపంలో గల హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి హనుమాన్ విగ్రహాన్ని, పూజా సామాగ్రిని గర్భగుడి నుంచి బయట పడేశారు. సమాచారం తెలుసుకున్న మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని. ఎలాంటి అల్లర్లు, గోడవలు కాకుండా అందరికి నచ్చజెప్పారు.

ఈ సందర్భంగా తోల్కట్ట గ్రామస్తులు బీజేపీ నాయకులు మధ్యాహ్నం 12 గంటలకు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఆ సమయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు కేఎస్ రత్నం, ప్రభాకర్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. రోడ్డుపై కొద్ది సేపు ధర్నా నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు వారికి నచ్చజెప్పి 2-3 రోజుల్లో



దుండగులను పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలపడంలో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హింధూ మనోభావాలు దెబ్బతీయకుండా ఇలాంటి సంఘటనలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. తోల కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ కమిటి చైర్మన్ అంజయ్యలు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం హనుమంతుడి పూజ ఉండడంతో కొందరు ఆలయానికి వచ్చి చూడగా విగ్రహం, సామాగ్రి బయట వేసి ఉండడంతో గ్రామస్తులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులు అక్కడకు చేరుకొని నచ్చజెప్పినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంజన్కుమార్ గౌడ్, ప్రకాష్ గౌడ్, కె.ఎస్.రత్నం, ప్రభాకర్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

### నిందితులను త్వరలో పట్టుకుంటాం : సిఐ పవన్కుమార్‌రెడ్డి

తోల్కట్టలో జరిగిన సంఘటనలో నిందితులను త్వరలో పట్టుకునేందుకు పరిశోధన చేస్తున్నాము. శుక్రవారం రాత్రి తోల్కట్ట హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు హనుమాన్ విగ్రహం, పూజ సామాగ్రిని బయట పడేశారు. నాయకులకు, గ్రామస్తులకు నచ్చజెప్పి ఎలాంటి గోడవలు జరగకుండా త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ శ్రీధర్, షాబాద్ సీఐ కాంతారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# అధికారికంగా మినీ క్రిస్మస్ వేడుకలు

**పాలకుర్తి, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
క్రిస్టియన్ సోదరులు ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, మరియు సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని. క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కున్నారు.

ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన అర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి, మరియు పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

క్రిస్టియన్ సోదరులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. విద్యా రంగంలో అవకాశాలు మరియు స్కాలర్షిప్స్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, మరియు మానవత్వంను పురస్కరించుకుంటుందన్నారు. ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం సభ్యసమాజం మద్దతు తీసుకుంటుందని తెలిపారు. ప్రతీ వ్యక్తి సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, క్రిస్మస్ పండుగ సందేశాన్ని



అందరితో పంచుకున్నారు. సమాజం అంతటా స్నేహసౌహార్ధాలు విస్తరించాలని ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, లావుడ్య మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయిక్, మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, సంచు సంతోష్, ధారావత్ సురేష్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, అధికారులు, పాస్టర్స్, క్రిస్టియన్ మత పెద్దలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# చైన్‌స్నాచర్ల మీద ఉక్కుపాదం మోపుతాం..

## మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

**ఎల్ బి నగర్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ ఈరోజు కమీషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ జోన్ లో ఈ సంవత్సరంలో మొత్తం 25 చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కాగా క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ ఎల్బీనగర్, ఐటీ సెల్ సహకారంతో అన్నిటినీ త్వరితగతిన విచారణ జరిపి అన్ని కేసులను పరిష్కరించిన అధికారులు మరియు 18 మంది సిబ్బంది ఈ రోజు రాచకొండ కమిషనరేట్లో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా అహర్నిశలు కృషి చేస్తున్నామని, మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో సీసీటీవీలను విస్తృతంగా వినియోగించడం కూడా కేసుల విచారంలో అధికారులకు ఎంతో ఉపయోగకరంగా



ఉందని తెలిపారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని మరియు చైన్ స్నాచర్లనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్ఓటి డిసిపి మురళీధర్, ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాలనరసింహారెడ్డి, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, వనస్థలిపురం, మీర్పేట్ డిఐలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాపై కేసు నమోదు చేయాలి



## అంబర్ పేట పోలీస్ స్టేషన్ వద్ద నిరసన

### మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్

**ఎల్ బి నగర్, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):**
కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం ఉదయం మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్ పేట పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్ పేట పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి



అంబేద్కర్ గారి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేంద్ర హెూమ్ మంత్రి అమితాషా మీద పిర్యాదు చేసి కేస్ నమోదు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాజుల కిషోర్ గౌడ్, నక్క మహేష్, సుధీర్, కోటేశ్వర్,రమేష్, గణేష్, నాయకులు కార్యకర్తలు మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

### - ఆర్ అండ్ బి చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి

**ఎల్‌బి నగర్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
ఆర్కే పురం అష్ట లక్ష్మి దేవాలయం కమాన్ పక్కన వైభవ్ షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి ఆర్ అండ్ బి చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి చేతుల మీదుగా శనివారం పుష్పగుచ్చం శాలువతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ప్రజలు పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి ఉన్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి, జహంగీర్ గౌడ్, పల్లె అజయ్ కుమార్, ఇటుకల నాగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ హాస్పటల్లో ప్రపంచ మెడిటేషన్ డే సెలబ్రేషన్స్

**మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం ఆయుర్వేద హాస్పిటల్లో యోగా ఇన్స్టిట్యూట్ అనిల్ ఆధ్వర్యంలో మెడిసిన్ డే సెలబ్రేషన్స్ జరిగాయి.





రకరకాల యోగా సాధనాలు,మెడిసిన్ సాధనాలు చేయించాడు. ప్రపంచ ధ్యాన దినోత్సవం ధ్యానం మరియు దాని ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి, జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించింది . శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పొందగలిగే అత్యున్నత ప్రమాణాలను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అదనంగా, జనరల్ అసెంబ్లీ యోగా మరియు ధ్యానం మధ్య సంబంధాన్ని ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు పరిపూరకరమైన విధానాల గురించి అనిల్ వివరించడం జరిగింది.



## షాపింగ్ మాల్ ప్రారంభించిన ప్రముఖ నటి శ్రీలీల

**ఎల్ బి నగర్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
సామాన్యులకు సరసమైన ధరలకు శ్రీ వైభవం షాపింగ్ మాల్‌లో దుస్తులు లభిస్తాయని ప్రముఖ సినీ నటి కుమారి శ్రీ లీలా అన్నారు. శనివారం కొత్తపేట లోని శ్రీ వైభవం షాపింగ్ మాల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన దుస్తులు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కొరారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వశ్వర్ రెడ్డి, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రాం రెడ్డి, కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, ఎండి వలస చలపతి, ఆఫ్తాబ్ అహ్మద్, వెంకటేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి రైతు నిరహారదీక్ష శిబిరం నుంచి మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు పాదయాత్ర

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ తో వారంరోజులుగా కురవిలో రిలే నిరాహారదీక్ష చేసిన తట్టుపల్లి గ్రామానికి చెందిన దళితరైతు, సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహదేవ్ కురవి నుంచి మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్ కు




పాదయాత్ర చేపట్టారు.

రూ. 2లక్షలలోపు ఉన్న రైతుల రుణాలన్నింటిని మాఫీ చేయాలని కోరుతూ చేపట్టిన ఈ పాదయాత్రకు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహ బూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, వివిధ రాజకీయ పక్షాల, ప్రజాసంఘాల నాయకులు కుర్ర మహేష్, నూతక్కి సాంబశివరావు, ఖాజా, మిర్యాల శ్రీనివాస్, పలువురు రైతులు, జర్నలిస్ట్‌లు సంఘీభావం తెలిపారు.

# మసీదు గేటు నిర్మాణానికి లక్ష సహాయం

**- గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్.**

**సకల కుల సౌభ్రాతృత్వం కోసం నాకు జన్మనిచ్చిన నా సుద్దాలకు అన్ని విధాల ఆర్థిక సహాయం అందజేస్తా**

**మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మా ఐలయ్య గౌడ్**

**గుండాల, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** శనివారం. సుద్దాల గ్రామ సర్వతోముఖ అభివృద్ధిలో భాగమైతున్నందుకు చాలా ఆనందం కలుగుతుంది యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామం సకల కుల మతాల అతీతంగా సుద్దాల గ్రామంలో పురాతన కాలం నుండి అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలకు నా వంతు కృషిగా సుద్దాల గ్రామ మసీదు నిర్మాణంలో భాగంగా మసీదు గేటు నిర్మాణానికి లక్ష రూపాయల వ్యయంతో ముందుకొచ్చిన మాజీ కౌన్సిలర్.

సుద్దాల గ్రామంలోని అనాదిగా వస్తున్న సంప్రదాయం సంస్కృతులను కాపాడేందుకు గ్రామ ప్రముఖులు నిర్ణయం మేరకు శిథిలావస్థలో ఉన్న మసీదును పునర్నిర్మానించేందుకు చేపట్టిన కార్యక్రమంలో గ్రామ పెద్దల సూచన మేరకు అవసరమైన నిధులు సమకూర్చే భాగంలో సుద్దాల పెద్దల అర్జీ మేరకు మసీదు యొక్క



గేటు నిర్మాణానికి పెద్దలు గూడవరమ్మా ఐలయ్య గౌడ్, ముందుకొచ్చి లక్ష రూపాయలు గేటు నిర్మాణానికి అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ గారు మాట్లాడుతూ సుద్దాల గ్రామ అభివృద్ధికి నాకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని నాకు జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని కలిగించిన పెద్దలకు గ్రామ యువకులకు ధన్యవాదాలు తెలియజేశారు గ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు ఉన్నా వాటికి నాకు తోచిన ఆర్థిక సహాయం అందజేస్తానని తెలియజేశారు



ఈ సందర్భంగా మసీదు గేటు నిర్మాణానికి సాయం చేసిన గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు జై గౌడ్ జిల్లా నాయకులు బత్తిని మహేష్ గౌడ్ గ్రామ అభివృద్ధిలో వారు చేస్తున్న ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని కులమతాల సంభ్రతృత్వాన్ని కాపాడడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు బత్తిని రాజు వట్టిపల్లి నరసయ్య ఏలే సురేష్ తుంగ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరచార్యులకు ఘన సన్మానం

**గుండాల, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** శనివారం సుద్దాల గ్రామ శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సరబోజు వెంకటేశ్వర చార్యులకు ఘన సన్మానం నిర్వహించారు హనుమాన్ భక్తులు జై గౌడ్ యాదాద్రి జిల్లా నాయకులు బత్తిని మహేష్ గౌడ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుద్దాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి మొదటి శనివారం హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు అనేక భక్తి కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధికి మరియు సనాతన ధర్మ ప్రచారానికై అహర్నిశలు కృషి చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు పురోహిత బ్రహ్మ అవార్డు గ్రహీత స్వర్ణ కంకణ అవార్డు గ్రహీత సుద్దాల గ్రామ వాసి సరబోజు వెంకటేశ్వర ఆచార్యులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొత్తపెల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భక్తులు మరియు పురోహితులు కృషి అభినంద నీయమని తెలియజేశారు ప్రతి శనివారం నిర్వహించి హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చాలా సంతోషమని పేర్కొన్నారు అదేవిధంగా ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రతి శనివారం ప్రత్యేక పూజల ద్వారా మంచి మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తులు తెలిపారు ప్రతి శనివారం భక్తాంజనేయ స్వామి దర్శనంతో అనేక సమస్యలు నుండి విముక్తి జరుగుతుందని కోరిన కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు తెలియజేస్తున్నారు వివిధ గ్రామాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క కోరికలను ముడుపులను చెల్లించి మంచి శుభప్రదమైన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగుతున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో భక్తులు గూడ నరసింహ,ఆదిత్య చారి, చిన్న సోమయ్య భాను తుంగ దయాకర్ నవీన్ మహేష్ నరసింహ రాజు తుంగ దయాకర్ వసంత తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కేంద్రమంత్రి అమీత్ షాకు పరిపాలన చేసే నైతిక హక్కు లేదు:సిపిఎం

**మండల కేంద్రంలో సిపిఎం సమావేశం**

**పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు రాజీనామా చేయాలనీ డిమాండ్**

**మోటకొండూరు, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** పార్లమెంటు సాక్షిగా అవమానిస్తూ ఎగతాళి చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుండి బర్తరాఫ్ చేయాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.

మోట కొండూరు మండల కేంద్రంలో శనివారం రోజున సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం చెరుకు అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అహంకారపూరితమైన తిరస్కారవ స్వరంతో భారత దేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ఓం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు .ఈ వాక్యాలు కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాదిమంది



అణగారిన వర్గాలకు సామాజిక శక్తులకు సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి జరిగిన అవమానమని అన్నారు.

భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపాధ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందుత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిశ్చయాత్మక చర్చలు నిబంధనలు పరిరక్షణ కోసం పోరాడడానికి లక్షలాది మందిని ప్రేరేపించాలని గుర్తు చేశారు. అమిత్ షాకు భారత రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని మరోసారి రుజువైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్, చెరుకు అనిల్, బందేల పోచయ్య, సిహెచ్ రోమన్,చీరాల ఉపేందర్ ,వంగపల్లి సాయిలు, దూడల శ్రీనివాస్ ,మొగిలిపేట నరసింహ, తదితరులు పాల్గొన్నారు





# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**ఎరిమేలిలో ఉన్న వావర్‌ను అయ్యప్ప స్వాములు ఎవ్వరు కూడా దర్శించుకోకూడదు**

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణనను కోగంటి సూర్యచంద్ - సుష్మ దంపతులు కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ శ్రీ పూర్ణా పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాలవేసి మండల దినములు పవిత్ర దీక్షలు చేసి ఎరిమేలి మసీదులో ఉన్న వావర్ దర్శించుకుంటున్నారు అయ్యప్ప స్వామికి ఎరిమేలి మసీదులో వావర్‌కు ఎలాంటి గురుశిష్యుల సంబంధాలుగాని లేవు కొంత మంది కావాలని సృష్టించినవి అందువలన అయ్యప్ప పవిత్ర మాల వేసి వావర్ దర్శించుకోవడం హిందూ ధర్మానికి విరుద్ధం ఎవ్వరు కూడా అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన హిందూ భక్తులు ఎవ్వరు కూడా వావర్ దర్శించుకోకూడదని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ బోరెం రాజశేఖర్ రెడ్డి కుంటల శశికాంత్ కొలను స్వామిదాస్ చోల్లేటి పాండు రంగచారి గంట నాగరాజు పాశం కృష్ణ పాశం సాయికుమార్ బైరు వెంకటేశం తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా స్థాయిలో మోడల్ స్కూల్‌కి ద్వితీయ బహుమతి

**రామన్నపేట, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ – 2024లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి ఖో ఖో పోటీలో ద్వితీయ బహుమతి పొందినట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు . మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాహి సున్నీస బేగం మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీ బహుమతి పొందినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు


**రామన్నపేట, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట పాత లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు




చిలకమర్రి కనకాచారి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగల్ విండోడైరెక్టర్ ఆవుల స్వామి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దంరఘుపతి రెడ్డి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** గ్రామానికి చెందిన కీ.శే పాక పెద్ద జంగయ్య గారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, అనంతరం కుటుంబ





సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాచకొండ రవి,కొండ గిరి గౌడ్,పాశం కృష్ణ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,ఉప్పల శ్రీనివాస్, చిలువేరు శంకర్, చిలువేరు వెంకులు,విక్రమ్,జీ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

**ఈనెల 28,29,30,31 తేదీ వరకు బ్యాంకు సేవలకు అంతరాయం**

**అడ్డగూడూరు,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకుగా పేరు మారనుందని అడ్డగూడూరు బ్యాంక్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారుతున్నందున ఈనెల 28, 29,30,31 తేదీల్లో బ్యాంకు అన్ని లావాదేవీలు నిలిపి వేయనున్నట్లు తెలిపారు. 01/01/ 2025 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని లావాదేవీలు జరుగుతాయి అన్నారు. బ్యాంకు ఖాతాదారులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, క్యాషియర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు



# చెరువులోకి దూసుకెళ్లిన కారు

## సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు వ్యక్తులు

**భూదాన్ పోచంపల్లి,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** కారు చెరువులోకి దూసుకెళ్లిన ఘటన భూదాన్ పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని హైదర్పూర్ గ్రామానికి చెందిన గూడూరు చంద్రారెడ్డి (హయత్ నగర్), సగ్గు ఎల్లారెడ్డి(ఎల్బీనగర్లో) నివసిస్తున్నారు. ఎల్బీనగర్ నుండి కారులో పోచంపల్లికి బ్యాంకు పని నిమిత్తం వెళ్తున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో మితిమీరిన వేగం అజాగ్రత్తతో కారు నడిపిస్తూ జలాల్పూర్ చెరువు కట్ట మూలమలుపు వద్ద అదుపు తప్పిడంతో పోలీసులు ఏర్పాటుచేసిన బోర్డును ఢీ కొట్టి కారు చెరువులోకి దూసుకెళ్లింది . ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు . ఈ విషయమే తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కారు ప్రమాదం నుండి సురక్షితంగా స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరినీ చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన జరగగానే సమాచారం అందుకున్న గ్రామస్తులు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. చెరువుకట్ట మూలమలుపు వద్ద పలు ప్రమాదాలు జరుగుతున్నయని గత నెలలో ఐదుమంది ప్రాణాలు బలిగోన్న రక్షణ చర్యలు చేపట్టడం లేదని, స్థానిక ఎమ్మెల్యే



కనీసం పరామర్శించిన పాపాన పోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు .ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# మా వార్డుకు చెత్త బండి రాదాయే

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులో చెత్తను సేకరించినందుకు చెత్త బండి రాక వార్డు ప్రజలు ఇబ్బందులు గురవుతున్నామని వార్డుకు చెందిన నాయకులు నిరసిస్తూ శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట చెత్తను పోసి నిరసన వ్యక్తం చేశారు. వార్డులో వారానికి ఒకసారి చెత్తను సేకరిస్తున్నారని, చేత్త పోగ వడంతో దోమలు విపరీతంగా పెరగడంతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకొని చేత్తను సేకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు చింతకింది కిరణ్ , వనం సతీష్ , సామల విజయ్, తడక క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

# అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
రాజ్యసభలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసిన హోమ్ మంత్రి అమీత్ షాను మంత్రివర్గం నుండి బర్త్ రఫ్ చేసి అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బి. ఆర్ అంబేద్కర్ ను రాజ్యసభ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడం భారత దేశ ప్రతిష్టను దెబ్బతీయటమే అన్నారు. బీజేపీ మనువాద సిద్ధాంతం, అంబేద్కర్ వ్యతిరేకత పార్లమెంట్లో ప్రదర్శించారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, గన్నేబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం,పుట్టల ఉదయ్ కుమార్, శాంగొండ రామచంద్రం, రాసాల రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పల్లివాడ యుపిఎస్‌లో అంతర్జాతీయ

# ధ్యాన దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్

**రామన్నపేట, డిసెంబర్ 20(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలం పల్లివాడ ప్రాధమికోన్నత పాఠశాలలో శనివారం రోజు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పాఠశాల అసెంబ్లీ అనంతరం 10నిమిషాల పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు



ధ్యానంలో పాల్గొన్నారు.అదే విధంగా ఫుడ్ ఫెస్టివల్ కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా వారి ఇంటివద్ద నుండి కొన్ని రకాల బలవర్ధక ఆహారపదార్థాలు తయారు చేసుకొచ్చి ప్రదర్శించారు. తదుపరి అందరికీ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు ఘాసీరాం, రఘురాం రెడ్డి, నిర్మల, పాల్వంచ హరికిషన్, జయశ్రీ, కృష్ణయ్య, భూపాల్, లలిత, మధుబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషక విలువలు కలిగిన

# ఆహార పదార్థాలను ఇవ్వాలి

**తుర్కపల్లి, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్లో భాగంగా తెలంగాణ ఆహార దినోత్సవ వేడు



కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా వివిధ రకాల వంటలను తయారు చేసుకొని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యంగా పెరగాలంటే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని అన్నారు .ఆహార దినోత్సవ ప్రదర్శనలో భాగస్వాములై తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆకుల విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జెన్నెపల్లి అరుణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో,(వార్తా వేదిక సూర్య):** మనిషి దైనందిన జీవితం గణితంతో ముడిపడి ఉందని, గణితంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహబూబాబాద్ జిల్లా ధంతాలపల్లి మండలం స్థానిక అక్షర స్కూల్లో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభతరం అవుతుందన్నారు. లెక్కల్లో రాణిస్తే పోటీ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### ఆకట్టుకున్న విద్యార్థుల గణిత ప్రదర్శనలు : ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
గణితంలో రాణించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ తెలిపారు. ఆదివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఒకరోజు ముందుగా శనివారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారితో కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితంపై ఆసక్తిని, మెలకువలను తెలుసుకొని



ముందుకు సాగాలన్నారు. గణితం పట్ల విద్యార్థులు తమలో ఉన్న భయాన్ని పోగొట్టుకొని ఆసక్తిని పెంచుకుంటే ఎన్నో అద్భుతాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. భారతదేశానికి చెందిన శ్రీనివాస్ రామానుజన్ చిన్న వయసులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారతదేశ ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారు చేసిన పలు ప్రయోగాలను చూసి విద్యార్థులను ఆయన అభినందించారు.



# ప్రతి వ్యక్తి ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి

### - చినుకని యువరాజు

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
ధ్యానం అన్ని సమస్యలకు, సమగ్ర ఆరోగ్యానికి



పరిష్కారం అని ప్రతి వ్యక్తి ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని యోగా సాధకులు చినుకని యువరాజు అన్నారు.

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యోగా సాధకులు చినుకని యువరాజు హాజరై మాట్లాడుతూ... "వసుదైక కుటుంబకం" అనే సూత్రాన్ని బలంగా విశ్వసించేది భారత్ అని అన్నారు.ధ్యానం ద్వారా మానసికస్పష్టత,ఒత్తిడి తగ్గింపు,ఎమోషనల్ బ్యాలెన్స్, శాంతి శ్రేయస్సు ఆధ్యాత్మిక ఎదుగుదల ఉంటుందని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, మెరుగు పరచడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ధ్యాన దినోత్సవంగా గుర్తించడం పట్ల ధ్యానం యొక్క సామర్థ్యాన్ని గురించి ప్రభావితం చేసే విధంగా ఉంటుంది అని డిసెంబర్ 21వ తేదీన ధ్యాన దినోత్సవంగా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులచే,ఉపాధ్యాయులచే ధ్యానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ,జిల్లా పరిషత్ పాఠశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు....

పాఠశాల విద్యార్థులు తాము తయారుచేసిన పలు ప్రయోగాలను పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనలో గణిత సంకేతాలను, గణిత చిహ్నాలను, ప్రయోగాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. గణిత ఉపాధ్యాయులు సుమలత, లావణ్య, శోభారాణి,పి అనూష, మహేందర్ రెడ్డి, రాజేష్, మునిరాతి శేఖర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, గణిత ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం సుధాకర్, ఏటిపి అనురాగిణి,గణిత ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**గుండాల డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
శనివారం బ్రహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుక సోఫియా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. నివాస ప్రాంతాలను సందర్శించి వారి ఆర్థిక స్థితి, కుటుంబ పరిస్థితులు వంటి వివరాలు ఈ సందర్భంగా అధికారులు సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నివాసాల వద్ద ఉండి సర్వేకు వచ్చే సర్వేయర్లకు పూర్తి సమాచారం అందజేసి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ బ్రాహ్మణపల్లి ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్‌లో చిలుక సోఫియా,కరోబార్ శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి అంజయ్య, సిబ్బంది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సుద్దాల గ్రామంలో

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన..

**గుండాల, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** శనివారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో శనివారం అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని గ్రామ అధికారులు కలిసి పరిశీలించారు. రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుని చేపట్టిన



సర్వే జిల్లాలో జోరుగా సాగుతోంది. దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను పగడ్బందీగా యాప్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టమన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు. అధికారులు నిర్ణీత గడువులోగా కేటాయించిన ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ బుర్ర మధు,కరొబార్ గోపాల్,ఎలా సురేష్ ఇంకా పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## అపర భగీరథుడు

# బీర్ల ఐలన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు

**తుర్కపల్లి,డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల పెద్ద బావి చెరువును గోదావరి జలాలతో నింపి రైతు కుటుంబాల్లో ఆనందం నింపేందుకు ఎనలేని కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు శనివారం నాడు గోదావరి



జలాలను మోటార్ల సాయంతో నీటిని పంపింగ్ చేస్తూ చెరువులోకి నీరు వచ్చేందుకు జేసీబీలతో తీస్తున్న కట్టుకాలువను పరిశీలించి గోదావరి జలాలను ప్రారంభించించిన సందర్భంగా ఆయన మాట్లాడారు గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సిఎం కేసీఆర్ చేయలేని పనిని చేసి చూపించిన రైతుల పాలిట అపర భగీరథుడు మన బీర్ల ఐలన్న అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు ధ్యానబోయిన నవీన్,గాజె యాకూబ్, గాదె మల్లేష్,కోట కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.









# ఎస్టి కాలనీ శేషమ్మ గూడెం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఆహార దినోత్సవం

**మనం ప్రతి రోజూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి..**

**సునిత ఉపాధ్యాయురాలు**

**విద్యార్థుల తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన**



నల్లగొండ టౌన్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): నల్లగొండ మండలంలోని ఎస్టి కాలనీ శేషమ్మ గూడెం ప్రభుత్వా పాఠశాలలో ఆహార దినో త్సవం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ.. మనం ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి.. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,పాలు, గుడ్లు, మాంసం,చేపలు మొదలగు ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు,కార్బోహైడ్రేట్లు మొదలైన పోషక విలువలు లభించి ఆరోగ్యంగా వుంటామని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సునిత, మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు రేణుక, ఈదమ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా రోగాల నుంచి దూరం కావచ్చు

**- సీనియర్ యోగా ఇన్స్పెక్టర్ భజరంగ్ ప్రసాద్**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాల నుంచి దూరం కావచ్చని సీనియర్ యోగా ఇన్స్పెక్టర్ భజరంగ్ ప్రసాద్ అన్నారు. చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా చిట్యాల ఆయుష్ హోమియో ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు అనంతరం విద్యార్థులచే



ధ్యానం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యము ఆనందంగా ఉండవచ్చని చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు. యోగా శిక్షకులు భజరంగ్ ప్రసాద్ వైష్ణవిలు ప్రదర్శించిన క్లిష్టమైన యోగ ఆసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యోగా ప్రదర్శన ఇచ్చిన శిక్షకులను ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): ఈనెల 28 29 30 తేదీలలో నల్లగొండలో నిర్వహించే టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి పిలుపునిచ్చారు. మల్లేపల్లి మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు గారిచే పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విద్యారంగం దశ, దిశను మార్చే విధంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. 28వ తేదీన ఉదయం విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




మరియు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు జిల్లాలోని ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ పాల్గొంటున్నారని అన్నారు. మొదటిరోజు సుమారు 5000 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని మిగిలిన రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు 600 మంది పాల్గొంటారని అన్నారు.

ఈ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎగ్జిబిషన్ కల్చరల్ యాక్టివిటీస్ ఉంటాయని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు S. భాను ప్రకాష్, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సంజీవ్ కుమార్, చిన్న ముత్యాలు, నజీర్, శ్రీదేవి, శోభారాణి, కోటయ్య నరేందర్, శ్రీధర్ మధుసూదన్, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీల పాలన రావాలి

- ప్రజాశాంతి పార్టీని గెలిపిస్తే వంద రోజుల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తా
- కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలి
- కనుమరుగైపోయిన కేసీఆర్
- కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం ఉన్న నాయకులు
- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్





నల్లగొండ, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు, శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేఏ పాల్ అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్..అని.తగ్గేదే లే..అని కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలని సూచించారు, కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులని ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హోమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లు.అన్నారు, ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని.. అభివృద్ధి మాత్రం జీరో. అని రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసిపోతుందని అన్నారు, ఇతర పార్టీలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నార నినల్లగొండ ను దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగైపోయాడని రేవంత్ రెడ్డి అధికారం వచ్చాక ఇంకా లక్ష కోట్లు తెలంగాణ ప్రభుత్వం అప్పు చేసింద న్నా రు,, ఆర్ఆర్ టాక్స్ రేవంత్ రెడ్డి టాక్స్ కట్టించుకుంటున్నారని ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారని ఆరోపించారు,

పర్మిషన్లు ఇచ్చిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను, ఇంజనీర్లను, ఎందుకు అరెస్టు చేయడం లేదని ఔటర్ రింగ్ రోడ్డు మాటల్లోనే గాని చేతల్లో లేదని ఐదు శాతం ఉన్న రొటీన్ 12సార్లు ముఖ్య మంత్రి పదవులు అనుభవించారని తెలిపారు,

60 శాతం ఉన్న బీసీలు ఆంధ్ర తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒకటే బీసీలపై ప్రేమ ఉంటే బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని మీరందరూ రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరితే కచ్చితంగా గెలుస్తారని మీకు కూడా తెలుసు అని 100% అభివృద్ధి నేను చేస్తానని, అప్పులు కూడా తీరుస్తానని అన్నారు, కాంగ్రెస్ టిఆర్ఎస్ వీరిద్దరి వల్ల అభివృద్ధి కాదని ప్రజలకు తెలిసిపోయిందని బిజెపి పార్టీ నామమాత్రం గానే ఉందని అందుకే ఈ పార్టీలకు గుడ్ బై చెప్పి బీసీల మద్దతు పార్టీగా ప్రజాశాంతి పార్టీలో చేరాలని కోరారు, ఈసారి సర్పంచ్ ఎన్నికలా గెలిచేవారు మా పార్టీలోకి రండి ఊర్లను అభివృద్ధి చేస్తానని తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తాన న్నారు, ఈసారి తెలంగాణలో బీసీ పాలన రావాలి అని కోరు కుంటున్నానని ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు డబ్బులు ఇచ్చి ఓటర్లను గొర్రెలుగా తయారు చేస్తున్నారని ఆరోపిం చారు. మోహన్ బాబుతో మాట్లాడించి మీడియాకు క్షమాపణలు చెప్పించానని చంద్రబాబు రేవంత్ రెడ్డి గురు శిష్యులు..ఎవరి పాలన బాగుందంటే ఎవరు మర్డర్ బాగా చేస్తారో. అడిగినట్లుందని సమాధానం ఇచ్చారు.

# 23న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి : సిపిఎం





నల్లగొండ టౌన్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్లు స్వాధీన పరచాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ పట్టణంలోని పద్మనగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను కలిసి డిసెంబర్ 23న నల్గొండ తాసిల్దార్ కార్యాలయం ధర్నా జయప్రదం చేయాలని సంతకాల సేకరణ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన డబల్ మాట్లాడుతూ 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించిందని అన్నారు. 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినదని తెలిపారు. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించిందని కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు లబ్ధిదారుల తరపున సిపిఎం అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి స్వాధీన పరచాలని కోరామని గుర్తు చేశారు 2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవని అవి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని కిటికీలు దర్వాజలు చోరీకి గురవుతూ కోట్ల రూపాయలు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారని రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జోక్యం చేసుకొని డబుల్ బెడ్రూమ్ ఇల్లు సందర్శించాలని అక్కడ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ పట్టణంలోని లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 23న తాసిల్దార్ కార్యాలయం జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పద్మ నగర్ శాఖ కార్యదర్శి గంజి నాగరాజు లబ్ధిదారులు కొలను నిర్మల రాపోలు యాదమ్మ జి స్వరూప దొంత సుజాత రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి**

**మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





దేవరకొండ, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): దేవరకొండలోని పెద్ద దర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి ఆయన డిమాండ్.వారి మరణం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, రమావత్ తులిసిరాం, సయ్యద్, మైబెల్లి, ఆఫ్రోజ్, బాబా,రియజ్,తదితరులు ఉన్నారు.

# పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్-2024

నల్లగొండ టౌన్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్స్ బాలబాలికల




హ్యాండ్ బాల్ జట్లు మరియు హాకీ జట్ల ఎంపికకు ముఖ్యఅతిథిగా టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మరియు హౌసింగ్ బోర్డ్ పిడి రాజ్ కుమార్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీన స్థాయి నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరిగింది అని, ప్రతి క్రీడా




కారుడు ఈ క్రీడలను సద్వినియోగపరుచుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డి వై ఎస్ ఓ నర్సిరెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఇందిరా, విమల



హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం, ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రవీందర్ శ్రీనివాస్ కవిత శ్రీనివాస్ కేశనాగులు వెంకన్న సురేందర్ రెడ్డి మాణిక్యం శ్రీకాంత్ రెడ్డి మరియు సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు అక్బర్ నరేష్ యూసుఫ్ శివ అంజి పాల్గొన్నారు.

# 18వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయండి : జట్టమోని యాదయ్య

దేవరకొండ డిసెంబర్ 21 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని డిసెంబర్ 25న నల్లగొండలో నిర్వహించే సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18 మహాసభను విజయవంతం చేయాలని శుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు జట్టమోని యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవ గోడపత్రికను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ వైద్యులపై దాడులు ఎక్కువయ్యాయని గుర్తు చేశారు.



గ్రామీణ వైద్యులు ఏకతాటిపై ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాలకూరి వెంకటేశ్వర్లు గౌడ్, దేవయ్య, నాగరాజు, నరసింహ గౌడ్, యాదగిరి గౌడ్ , వేమన్ రెడ్డి ,గిరి వెంకటయ్య గౌడ్ ,అలుగుల లచ్చిరెడ్డి, స్వామి నందీశ్వర్ ,రమావత్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# ధ్యానంతో మనసుకు ప్రశాంతత లభిస్తుంది

**- మండల విద్యాధికారి గురువారావ్**

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):** ధ్యానంతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని మండల విద్యాధికారి గురువారం అన్నారు శనివారం త్రినీటి పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా ప్రముఖ త్రినిటీ విద్యాసంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు త్రినిటీ విద్యాసంస్థలలో ఏర్పాటు జ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ధ్యానం






యొక్క విశిష్టతలను తెలుపుతూ ధ్యానంలో కూర్చోవడం వలన మనసు శారీరక భాగాలు ఉత్తేజతను పొంది దైనందిన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనగలరని,విద్యార్థుల యొక్క ఏకాగ్రత పెరిగి వారు పటించిన పాఠ్యాంశాలను మననను చేయకనే గుర్తుండి సమయపాలనతో పరీక్షల నందు అత్యున్నత మూల్యాంకనంతో ముందడుగు వేయగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యార్థిని విద్యార్థులకు సమయ పాలన యొక్క విశిష్టతలను అవసరాన్ని వివరిస్తూ ఇవి ఆచరణకు రావాలంటే ధ్యానంతోనే మన ఋషులు మునులు అలవర్చుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జన సైనికుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు భీమా చెక్కు

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో 300 పైగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు. జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురం కి చెందిన



గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు గంగాపురం మౌనిక కి రూ.5 లక్షల రూపాయల బీమా చెక్కు అందించేలా కృషి చేశారు. జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ ఈరోజు మధ్యాహ్నం హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయం లో ఈ భీమ చెక్కు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ రాజలింగం, కావ్య, నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి, పర్నే శివారెడ్డి, తోర్పునూరీ లింగస్వామి గౌడ్ మెగావత్ రాజు నాయక్. తదితరులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో

# అమిత్ షా చిత్రపటం దగ్ధం

- అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి
- మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు
- అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తప్పవు
- అంబేద్కర్ నిజంగా దేవుని కంటే ఎక్కువ
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ను ప్రస్తావించడం ఎందుకని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ ను అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ పై అమిత్ షా వాక్యాలు నిరసిస్తూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం బ్లాక్, మండల అధ్యక్షులు ఊదరి, నరసింహ ఊదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి నిరసన చేపట్టి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం పనిపాటిగా పెట్టుకున్నారని దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు మతాలు ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హెూం శాఖ పదవిలో ఉన్న అమీషా నేడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా సిగ్గుచేటు ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, షాది ఖానా చైర్మన్ కరీం, మోగుదాల రమేష్ గౌడ్, ఊదరి వెంకటేష్ మహాజన్, చింతల సాయిలు, బక్క శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, కట్టెల లింగస్వామి, పెద్దగోని రమేష్ గౌడ్, ఆవుల ఏసుదాసు, చెరుకు లింగస్వామి, వీరమల్ల సత్తయ్య గౌడ్, కొంతం బుచ్చిరెడ్డి, ఐత రాజు లింగస్వామి, మాధగోని శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి, ఎండి ఎజాజ్ దాసరి గణేష్, నెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహార దిక్షకు కే.వీ.పీ.యస్ సంపూర్ణ మద్దతు...

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 21(వార్తా వేదిక సూర్య):**
నిరుపేదలకు భూమి ఇండ్లు విద్యా వైద్యం ఉపాధి కొరకు నల్గొండలో ఆమరణ నిరహార దిక్ష కు దిగిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తలారి రాంబాబు, శ్రీను లకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. శనివారం రోజున పూలె విగ్రహం ముందు 2వ రోజు జరుతున్న దిక్షకు మద్దతుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..పాలకులు మారిన ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. విద్యా, వైద్యం కార్పొరేట్ పెద్దల చేతుల్లోకి పోవడం వలన విద్యా అందని ద్రాక్షలా మారిపోయిందని అన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులు పేదలను దోచుకుంటున్నాయని





అన్నారు. ప్రభుత్వ దావఖానాలలో మందులు, వసతుల కొరత తీవ్రంగా ఉందని, బడ్జెట్ కేటాయించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలిని సమస్య పరిష్కారంకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.






# జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్

**ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్**

టీమిండియా కెప్టెన్‌గా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్ అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్ అన్నాడు. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా సారథ్య బాధ్యతలు అతనికే ఇవ్వాలని సూచించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాను నడిపించిన విషయం తెలిసిందే.వ్యక్తిగత కారణాలతో ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరం కాగా.. బుమ్రా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అసాధారణ కెప్టెన్సీతో పాటు అద్భుత బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో భారత్‌కు చారిత్రాత్మక విజయాన్నందించాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులో రావడంతో అతనే జట్టును నడిపించగా.. టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డ్రాతో గట్టెక్కింది. రోహిత్ శర్మ అటు బ్యాటర్‌గానూ.. ఇటు కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. చివరి రెండు టెస్ట్‌ల్లోనూ రోహిత్ విఫలమైతే.. కెప్టెన్సీకి గుడ్ బై చెబుతాడని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా అద్భుతమైన కెప్టెన్సీ ఆప్షన్ అవుతాడని అలెన్ బోర్డర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా అసాధారణ బౌలింగ్‌తో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా తనను తాను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. ఫీల్డ్ సెటప్ కూడా అద్భుంగా సెట్ చేశాడు. అతని బౌలింగ్ శైలి ఇతర బౌలర్ల కంటే భిన్నంగా ఉంటుంది.ముఖ్యంగా మణికట్టు, బంతిని వదిలే స్థానం కాస్త ఆలస్యంగా ఉంటుంది. అతని రన్నప్ కూడా భిన్నంగా ఉంటుంది. దాంతో బుమ్రా బౌలింగ్‌లో బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు.'అని అలెన్ బోర్డర్ వివరించాడు. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది.

# శతకంతో చెలరేగిన శ్రేయస్ అయ్యర్

**51 బంతుల్లోనే శతకాన్ని అందుకున్న అయ్యర్**



టీమ్ఇండియా స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ దేశవాళీ టోర్నీల్లో అదరగొడుతున్నాడు. శనివారం ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ మొదటి మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు. కేవలం 51 బంతుల్లోనే శతకాన్ని అందుకున్నాడు. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం బి గ్రౌండ్‌లో ముంబై, కర్ణాటక జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ అంగ్‌క్రిష్ రఘువంశీ 6 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే (78)తో వన్‌డౌన్ బ్యాటర్ హార్దిక్ తామోర్(84) ముంబై ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 141 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. నాలుగో స్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కర్ణాటక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు బాదుతూ స్కోరు బోర్డును రాకెట్ వేగంతో పరుగులు పెట్టించాడు.

# టీమిండియా మాజీ ఆటగాడిపై అరెస్ట్ వారెంట్..

**ఎఫ్ఐఎఫ్ చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులు**

టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఉద్యోగులను, ప్రభుత్వాన్ని మోసం చేసిన కేసులో అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. రాబిన్ ఉతప్ప సెంచరీస్ లైఫ్ స్టైల్ బ్రాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీని నడుపుతున్నాడు. ఈ కంపెనీలో పనిచేస్తున్న చాలా మందికి ఎఫ్ఐఎఫ్ చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. రాబిన్ ఉతప్పకు చెందిన కంపెనీ జీతంలో పీఎఫ్ సొమ్మును కట్ చేసినా.. ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాల్సిన రూ. 23 లక్షలు జమ చేయలేదంట. దీంతో రాబిన్ ఉతప్ప కంపెనీ మోసం చేసిందంటూ ఆరోపించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పీఎఫ్‌వో ప్రాంతీయ కమిషనర్ షడక్షిరి గోపాల రెడ్డి రాబిన్ ఉతప్పను అరెస్ట్ చేయాలంటూ పులకేశి నగర్ పోలీసులకు ఈ నెల నాలుగో తేదీన లేఖ రాశారు. ఈ నేపథ్యంలో నోటీసు జారీ చేసేందుకు పోలీసులు రాబిన్ ఉతప్ప ఇంటికి వెళ్లారు. కానీ, ప్రస్తుతం అతను ఆ చిరునామాలో నివాసం ఉండడంలేదు. దీంతో ఇప్పుడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ అమలులోకి వచ్చింది. ప్రస్తుతం రాబిన్ ఉతప్ప ఇండియాను వదిలి దుబాయ్‌లో స్థిరపడ్డాడు. ప్రస్తుతం అతడిపై కేసు నమోదు కావడంతో బెంగళూరు వచ్చే అవకాశం ఉంది. టీమిండియా తరపున 46 వన్డేల్లో 42 ఇన్నింగ్స్‌లు ఆడిన రాబిన్ ఉతప్ప 6 అర్ధసెంచరీలతో మొత్తం 934 పరుగులు చేశాడు. అలాగే, అతను 13 %ు%20 మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు మరియు 12 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు.





వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

### 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ

## ఆడియన్స్ థ్రిల్ అవుతారు: అనన్య నాగళ్ల

**'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్?**

ఇప్పటివరకూ ఇలాంటి కథ నేను వినలేదు. మోహన్ కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది. ఒక సంఘటన జరిగినపుడు అందులో ఒకొక్కరి కోణం నుంచి ఒకొక్క పెర్ఫెక్టివ్ ఉంటుంది. ఇలా కథని తీసుకెళ్లడం నాకు చాలా ఇంట్రస్టింగ్ గా అనిపించింది. కథ వినగానే ఓకే చెప్పాను. ఇది చాలా డిఫరెంట్ కథ. వందశాతం ఆడియన్స్ కి ఈ సినిమా మంచి క్రిస్మస్ గిఫ్ట్ అవుతుంది.

**టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?**

ఇందులో డిటెక్టివ్ అమ్మ పేరు షర్మిలమ్మ, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓం ప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హెూమ్స్ అని పెట్టడం జరిగింది. తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. అందుకే అందరికీ కనెక్ట్ అయ్యేవిధంగా ఆ ట్యాగ్ ని పెట్టడం జరిగింది.

**మీ పాత్ర గురించి ?**

ఇందులో నా పాత్ర పేరు భ్రమరాంబ. కథలో నా రోల్ చాలా బావుంటుంది. ఇప్పటివరకూ చేయని రోల్. అలాగే ఇది ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఓ కేసు జరిగింది. ఆ కేసు తీగలాగితే డొంక కదిలినట్లుగా చాలా మలుపులతో కథనం ఎంగేజింగ్ గా ఉంటుంది. ఇందులో రవితేజతో నటించడం మంచి ఎక్స్ పీరియన్స్, కొత్త వారిలో ఒక జీల్ వుంటుంది. తను వున్న సీన్ బెటర్ చేయడానికి చాలా ప్రయత్నించారు. అది నాకు చాలా నచ్చింది. ఇందులో ఒక క్యూట్ లవ్ స్టోరీ వుంటుంది. థ్రిల్ సస్పెన్స్ అన్నీ వుంటాయి.

**మ్యూజిక్ గురించి ?**

ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి, శ్రీకాకుళం పాటకు బాగా కనెక్ట్ అయ్యారు. లవ్ స్టోరీ సాంగ్ కూడా చాలా బాగా వచ్చింది.

**పవన్ కళ్యాణ్ తో వర్క్ చేశారు కదా.. ఆయన ఎలాంటి కాంప్లిమెంట్స్ ఇచ్చారు ?**

కోర్టు సీన్ చేస్తున్నప్పుడు చాలా బాగా చేస్తున్నారు మీలో ఎమోషనల్ కోషేంట్ చాలా వుంది, రియల్ పెయిన్ కనిపిస్తుందని చెప్పారు. అది నాకు చాలా ఆనందంగా అనిపించింది.

**ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన ఉందా ?**

తెలుగుతో పాటు హిందీలో ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా ఆల్రెడీ చేస్తున్నాను.



## 'ఓదెల 2' నుంచి తమన్నా టెర్రిఫిక్ లుక్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల2 నిర్మాతలు తమన్నాను తన పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం టెర్రిఫిక్ గా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె పాత్ర ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ నేచర్ ని సూచిస్తున్నాయి.

ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్ ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా తన పాత్ర కోసం ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్వాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొంది స్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వబోతోంది.



## వెంకీతో బాలయ్య... స్పెషలేంటంటే?

నందమూరి బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ షో ప్రస్తుతం నాలుగో సీజన్ నడుస్తుంది. ఈ సీజన్ మొదటి నుంచి బాలయ్య ఉత్సాహ భరితంగా కనబడుతున్నారు. సీజన్ 4లో స్టార్ సెలబ్రిటీలు క్యూ కడుతున్నారు. లేటెస్ట్ గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ ఎపిసోడ్ కోసం విక్టరీ వెంకటేష్ రాబోతున్నారు. డిసెంబర్ 22 అంటే ఆదివారం ఈ ఎపిసోడ్ షూట్ ఉండబోతుంది. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు. వెంకీతో బాలయ్య వెరీ స్పెషల్ ఎపిసోడ్ లోడింగ్ అవుతుంది. ఈ ఇద్దరు కలిసి ఏదో ఒకటి రెండు మాటలు తప్ప పెద్దగా మాట్లాడింది లేదు. ఐతే ఈసారి వీరిద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్ లో సర్ ప్రైజ్ చేయనున్నారు. ఈ టాక్ షోతో బాలయ్య తన ఫ్యాన్స్ కే కాదు కామన్ ఆడియన్స్ కు కూడా దగ్గరయ్యాడు. ఇక ఈ టాక్ షోలో వెంకటేష్ కూడా వస్తే ఇద్దరు ఎలాంటి సంభాషణ జరుపుతారు అన్నది ఫ్యాన్స్ అంతా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. వెంకీతో బాలయ్య ఈ ఎపిసోడ్ చాలా స్పెషల్ గా ఉండబోతుంది. బాలయ్య మాస్ తో పూనకాలు తెప్పిస్తే.. వెంకటేష్ తన ఎమోషన్ తో హృదయాలను పిండేస్తాడు. అసలు ఒకరి గురించి ఒకరు ఎలా మాట్లాడుకుంటారు. వీరి మధ్య ఎలాంటి రిలేషన్ ఉంది అన్నది ఈ ఎపిసోడ్ తో తెలుస్తుంది. టాలీవుడ్ నాలుగు స్తంభాల్లో బాలయ్య, వెంకటేష్ లు కూడా ఉన్నారు. ఈ ఇద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్‌లో చేసే హంగామా ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్ అందిస్తుందని చెప్పొచ్చు. బాలకృష్ణ డాకు మహారాజ్, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం ఈ రెండు సినిమాలు కూడా సంక్రాంతికి వస్తున్నాయి.

## బరోజ్ 3డీ ప్రేక్షకులకు చాలా యూనిక్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: మోహన్ లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ 'బరోజ్ 3డీ'. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

**బరోజ్ జర్నీ ఎలా మొదలైయింది ?**

బరోజ్ త్రీడీ ఫాంటసీ ఫిల్మ్. ఇప్పటివరకూ మలయాళం నుంచి మూడు త్రీడీ సినిమాలే వచ్చాయి. అయితే బరోజ్ ల శో



ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొని చాలా యూనిక్‌గా సినిమాని రూపొందించాం. సినిమా అద్భుతంగా వచ్చింది. విజువల్ వండర్ తో పాటు స్టోరీ టెల్లింగ్ ని రీడిస్కవర్ చేసేలా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చేలా వుంటుంది.

**ఈ కథకు స్ఫూర్తి ఉందా ?**

గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ నవలను ఆధారంగా చేసుకొని ఒక ఇమాజనరీ అడ్వంచర్ కథని రూపొందించాం. వాస్కో డి గామాలో దాగి ఉన్న రహస్య నిధిని కాపాడుతూ వచ్చే బరోజ్, ఆ సంపదను దాని నిజమైన వారసుడికి అందించడానికి చేసే ప్రయత్నాలు చాలా అద్భుతంగా వుంటాయి. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్త వుంటుంది. ప్రేక్షకులు ఓపెన్ మైండ్ తో వచ్చి ఈ ఇమాజినరీ వరల్డ్ ని ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను.

**త్రీడీ సినిమా నిర్మించడంలో ఎదురుకున్న సవాళ్ళు ?**

త్రీడీ సినిమా చేయడం అంత ఈజీ కాదు. ప్రత్యేకమైన కెమరాలు అవసరం పడతాయి. అన్ని కెమరాల విజన్ పర్ఫెక్ట్ గా సింక్ అవ్వాలి. ప్రేక్షకడికి గొప్ప త్రీడీ అనుభూతి ఇవ్వడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

**తొలిసారి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?**

ఈ సినిమాకి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పని చేశారు. హాలీవుడ్ పాపులర్ కంపోజర్ మార్క్ కిల్లియన్ బీజీఎం ఇచ్చారు. ఆడియన్స్ కి చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. 12 ఏళ్ల లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి సాంగ్స్ కంపోజ్ చేయడం మరో విశేషం. టాప్ లెన్స్ మ్యాన్ సంతోష్ శివన్ కెమరా వర్క్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తుంది. విజువల్స్ ప్రేక్షకుడికి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అలాగే గ్రాఫిక్స్ వర్క్ కూడా అద్భుతంగా వుంటుంది. దీని కోసం యానిమేటెడ్ క్యారెక్టర్స్ కూడా క్రియేట్ చేశాం. చాలా మంది హాలీవుడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేశారు.



## శ్రీవల్లి ది గర్ల్ ఫ్రెండ్

తన కెరీర్ లో మెమొరబుల్ ఇయర్ 2024కు సెండాఫ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది నేషనల్ క్రష్ రశ్మిక మందన్న. ఈ ఏడాది ఆమె "పుష్ప 2" వంటి బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లలో బాలీవుడ్ లోనూ కొత్త రికార్డ్ లు క్రియేట్ చేసింది "పుష్ప 2". ఈ చిత్రంలో శ్రీవల్లిగా రశ్మిక పర్ ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. రశ్మికకు ఎంతోమంది కొత్త అభిమానులను సంపాదించిపెట్టింది. "పుష్ప 2" తో పాటు రశ్మిక మందన్న నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా రశ్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా కూడా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాలో నటించడం కూడా రశ్మికకు 2024 మిగిల్చిన ఒక మంచి మెమొరీ. ఈ బ్లాక్ బస్టర్ ఇయర్ కు సెండాఫ్ ఇస్తూ మరో సెన్సేషనల్ స్టార్ట్ కోసం 2025 కు వెల్ కమ్ చెప్పేందుకు రశ్మిక క్యూరియస్‌గా వెయిట్ చేస్తోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**